# త్వరలో మీ ముందుకు వస్తా..

- అందరి ఆశీస్సులతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డా..
- బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక టౌన్/దుబ్బాక, నవంబర్ 2: త్వరలో మీ ముందుకు వస్తా.. మీరు ఎక్కడా, ఎవ్వరూ టెన్షన్ పడొద్దు.. భగవంతుడి దయతో ప్రాణాపాయం తప్పిందని బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతూ దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు గురువారం సాయంత్రం తన సందేశాన్ని పంపించారు. భగవంతుడి దయ, ప్రజల ఆశీస్సులతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డానన్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నా.. మరో వారం రోజుల్లో మీ ముందుకు వస్తానని ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు తెలిపారు. నియోజకవర్గంలో తన గురించి ఎవ్వరూ టెన్షన్ పెట్టుకోవద్దని త్వరలోనే అందరి ముందుకు వస్తానని తెలిపారు.



యశోద దవాఖానలో చికిత్స పొందుతూ మాట్లాడిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

# మళ్లీ బీఆర్ఎస్‌దే విజయం



దోసపల్లిలో గ్రామస్తులతో బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్ ఆటా పాటా

- కాంగ్రెస్‌కు ఓటేస్తే సంక్షోభమే
- కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష
- స్థానిక బిడ్డగా ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే క్రాంతికిరణ్

రేగోడ్, నవంబర్ 2: 'అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదు, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమవుతుంది. కర్ణాటక లెక్క కరెంట్‌కు గోసపడాల్సిందే.. టార్చిలైట్ పట్టుకొని పొలాల దగ్గరికి వెళ్లే రోజులు వస్తాయి. ప్రజలారా మీ ఓటు రైతుబంధుకు వేస్తారో లేదా రాబంధువులకు వేస్తారో ఒకసారి ఆలోచించండి. కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలు నమ్మకండి, కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష' అని బీఆర్ఎస్ అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. గురువారం మండలంలోని దోసపల్లి, లింగంపల్లి, సిందోల్, ప్యారారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో క్రాంతికిరణ్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదని, అందరికీ అందుబాటులో స్థానికంగా ఉంటానని చెప్పారు అభివృద్ధి, సంక్షేమమే తన ధ్యేయమన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా పథకాలు అమలు చేస్తామన్నారు. ఓట్ల కోసం వచ్చే ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మవద్దు. నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడం లేదో ప్రతిపక్షాలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అందోల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ చెబుతున్న ఆరు గ్యారంటీలకు వారంటీ లేదని, మన పథకాలకు మాత్రం సీఎం కేసీఆరే గ్యారంటీ అన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, నేడు పంజాబ్‌ని తలదన్నేలా వరి పండిస్తున్నామని తెలిపారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, మాజీ అధ్యక్షుడు వినోద్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రవీందర్, మెదక్ జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు బసంత్, రైతుబంధు మండల అధ్యక్షుడు రాధాకిషన్ గుప్తా, నాయకులు శ్రీను పటేల్, మైతాబ్, అక్బర్‌అలీ, షాదుల్, సర్పంచ్‌లు నర్సింలు, సమంత, తుకారాం నాయక్, సిధారెడ్డి, విజయలక్ష్మీగురునాథ్‌రెడ్డి, పూలమ్మ, మంజులా నాగయ్య, శేఖర్, ప్రశాంత్, డైరెక్టర్ భాస్కర్, నర్సింగ్‌రావు, రాంరెడ్డి, ముప్పారం అంజయ్య, శ్యామయ్య, శివయ్య, బషయ్య, అమరసింహారెడ్డి, రాంకిష్టారెడ్డి, పండల్ రెడ్డి, శివకుమార్, సంతోష్, సంజీవ్, మోసీన్, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రఘునాత్, వీరారెడ్డి ఉన్నారు.

# ప్రభాకర్‌రెడ్డికి భారీ మెజార్టీ ఖాయం



ఆకారంలో బీడీ కార్మికురాలును ఓటు అభ్యర్తిస్తున్న ఎంపీపీ పుష్పలత



ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఆకారంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచార ర్యాలీ

దుబ్బాక, నవంబర్ 2: ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా గెలిచేది బీఆర్ఎస్సే అని, దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు ఎల్లు రవీందర్‌రెడ్డి, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో కారు గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటరును కలుస్తూ సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. ప్రభాకర్‌రెడ్డిపై దాడి అమానుషమని, ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయాలకు చరమగీతం పాడాలన్నారు. మృదుస్వాభావి, నిస్వార్థ నాయకుడైన ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకొని దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేసుకుందామన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో దొంగ హామీలతో గద్దెనెక్కిన రఘునందన్‌కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతీకృష్ణ, ఆకారం సర్పంచ్ నాగభూషణం, ఆకారం, తిమ్మాపూర్ ఎంపీటీసీలు పోలబోయిన లక్ష్మీనారాగౌడ్, మాధవి, బీఆర్ఎస్ నాయకులు కిషన్‌రెడ్డి, నారాగౌడ్, రాజయ్య, శ్రీనివాస్, సద్ది రాజిరెడ్డి, రాజలింగంగౌడ్, బాల్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, సత్తయ్య, తిరుపతిరెడ్డి, కిషన్‌రెడ్డి, హరిబాబు, కరుణాకర్‌రెడ్డి, నర్సింలు ఉన్నారు.

## కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి



దుబ్బాకలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాక టౌన్, నవంబర్ 2: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, నిమ్మ రజిత, దేవుని లలిత, ఆస స్వామి, బీఆర్ఎస్ మున్సిపల్ శాఖ ఎన్నికల ఇన్‌చార్జి మహేశ్, మున్సిపల్ శాఖ అధ్యక్షుడు వంశీకృష్ణ, రాష్ట్ర నాయకుడు రొట్టె రాజమౌళి, శ్రీరాం రవీందర్, గుండబోయిన వెంకటేశ్వర్, పెంటం రాంచంద్రం పాల్గొన్నారు.

## రూ.1.49 లక్షల నగదు పట్టివేత

మిరుదొడ్డి, నవంబర్ 2: అల్వాల-చెప్యాల క్రాస్ రోడ్డులో ఎన్నికల నిబంధనలను అతిక్రమించి తరలిస్తున్న నగదును గురువారం పోలీసులు సీజ్ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బోనాల మల్లేశం, మిరుదొడ్డి ఎస్సై వై.నరేశ్ వివరాల ప్రకారం.. అల్వాల-చెప్యాల క్రాస్ రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలం జంగపల్లికి చెందిన ఎల్పుల నర్సింహులు సిద్దిపేట నుంచి బైక్‌పై జంగపల్లి వెళ్తున్నాడు. ఆ బండి ఆపి తనిఖీ చేయగా రూ.లక్షా 49 వేలు నగదు కనిపించింది. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఆ డబ్బులు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# బీఆర్ఎస్‌కు బలం, బలగం ప్రజలే..



అల్వాలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, నవంబర్ 2: బీఆర్ఎస్‌కు బలం, బలగం ప్రజలే అని ఎంపీపీ గజ్జల సాయిలు సాయిలు, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా అల్వాల, లింగుపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజలు ప్రభాకరన్నకే ఓటని చెప్పిన సందర్భంగా 'నడువు నడువు నడువమే రామక్క' పాట పై మహిళలు నృత్యాలు చేసి అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపునకు తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలే శ్రీరామరక్షగా నిలుస్తాయని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలను నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎనగంటి కిష్టయ్య, జోగ్గారి బాల్‌నర్సయ్య, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ.అహ్మద్, ఏఎంసీ మాజీ చైర్మన్లు సత్యనారాయణ, బాపురెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజు, బీఆర్ఎస్ నాయకులు సూకురి లింగం, ప్రసాద్, భూపతి గౌడ్, చంద్రం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి ప్రముఖుల పరామర్శ



కత్తి దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, మల్లారెడ్డి, ఎంపీలు సురేశ్‌రెడ్డి, పార్థసారథిరెడ్డి, ప్రభుత్వ విప్ శంభీపూర్‌రాజు



రామక్కపేటలో ప్రభాకర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న విశ్వకర్మ సంఘం నాయకులు

## ప్రభాకర్‌రెడ్డికే మా మద్దతు

దుబ్బాక, నవంబర్ 2: బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికే తమ సంపూర్ణ మద్దతు అని దుబ్బాక మండలం రామక్కపేట విశ్వకర్మ సంఘం నాయకులు ప్రకటించారు. గురువారం రామక్కపేటలో బీఆర్ఎస్ దుబ్బాక ఎన్నికల పరిశీలకులు ఎల్లు రవీందర్‌రెడ్డి, దుబ్బాక జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి సమక్షంలో విశ్వకర్మలు తమ మద్దతును ప్రకటించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు తమ వంతు ప్రచారం చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, లక్ష్మణ్, ప్రభాకర్, స్వామి, కిషన్‌రెడ్డి, రాజయ్య, శ్రీధర్, తదితరులున్నారు.